ప్రకృతిలో పవిత్రత

ఆంగ్లమూలం – డా. రోస్మేరి విల్కిన్సన్ (USA)
తెలుగు అనువాదం : డా. జె. బాపురెడ్డి (INDIA)

SA IN NATURE

English Original - **Dr. Rosemary C. Wilkinson** (USA)
Telugu Translation - **Dr. J. Bapu Reddy** (India)

JAYAM PUBLICATIONS
HYDERABAD (INDIA)

PRAKRUTILO PAVITHRATHA

(Sacred in Nature)

By

Rosemary C. Wilkinson

Translated by

J. Bapu Reddy

World Copyright, 1993 ©
by **Dr. Rosemary C. Wilkinson**
3146, Buckeye Court
Placerville
CA 95667 USA

Price: Rs. 50
US $ 10

Published by:
JAYAM PUBLICATIONS
Plot No.10, Road No.5
Jubilee Hills
Hyderabad 500 033. India.

Printed at:
Vipla Computer Services
Nallakunta, Hyderabad-44.
INDIA. Ph: 667476, 666242

Rosemary Wilkinson
Author

J. Bapu Reddy
Translator

Released at the
XIV WORLD CONGRESS OF POETS
Monterrey Mexico,
19-23 August, 1993

by Dr. Alfredo Gracio Viecnte,
President of XIV Congress of Poets

Dedicated to the Sacred Memory
of
Alfonso Reyes (1889 - 1959)
(Renowned poet, Essayist and Historian of Mexico)

First copy presented to
Justice S. Mohan
(President IX World Congress of Poets held
at Madras, India in 1986)

Dr Rosemary C. Wilkinson - A World Poet

'A moving and powerful voice in World Poetry Movement, Rosemarys verses are among the finest in all contemporary poetry. She is loved and honoured in six continents as one of the great humanistic voices of our time. Her expressions are characterized by surprises with an enormous synthetic force. Words issue forth from an interior forge and hammered in the flames of her creativity, they blaze a richness and variety, rarely witnessed in American poetry. They possess enormous lyric force, portraying variegated emotions of her life. They possess immense profundity and rare vision.

Dr. Krishna Srinivas,
President, World Poetry Society, Madras 42 India.

✦✦✦

Rosemary C. Wilkinson has emerged as one of the worlds few great women poets, in the firmament of contemporary world poetry. She is a rare genius with a striking difference. She is an extreme indiidualist, with a quick mind and an fine sense of humour. She is a committed poet with a missionary zeal. A great observer and interpreter of life around her. To Rosemary, poetry is a search after the ultimate Real - a magic note, a philosophic interrogation, an incantation, a celebration, an exploration. One can easily observe the fine blending of classicism and Romanticism in her poetry. She is a classicist as far as her technical restraint, philosophical, moral and theological concepts are concerned. She is a Romanticist, as far as her humanitarian tendencies, mystic exhilerations, description of nature, expression of Fantancy and whimsicalities are concerned.

Rosemary has all the refined poetic sensibilities of Emily Dickinson, in her sympathatic portrayal of nature, in her bold imagery and in her concern for ideas. Like Pope, she fuses a variety of experience into flawless poetry. Like Robert Frost, Rosemary is cryptic, brief, brooding, simple and prophetic in her poetry. Like Emerson, Rosemary feels that poet must order his experience' to distilled unity. Like T. . Eliot, Rosemary expresses her anguish and concern for the regenerating Values in our time. Like Hopkins, Rosemary discvers the reflection of the beauty of God in the beauty of nature. And like Blake,

Rosemary sees a world in a grain of sand, an eternity in an hour.

'As if' a meaningful poem, which talks about fascinating philosophy of life:

Work as if it were the last day
Sing with a heart full of joy
Play with a heart full of zest
Live with a mind filled with peace,
Then you are a partaker of the holy.

Rosemary is a master artist as her Haiku's are concerned. They are short, sweet and replete with meaning. These short poems are excellent maxims with philosophic undertones:

We Yearn
to return
whence we came.

A through analysis of her poetry reveals that Rosemary is a poet of many excellences. She writes magical and vibrating verses. There is verbal beauty and imagistic delicacy in her lyrics. Her lyrics abound in mystical melody, which resounds like enchanting mantras. Rosemary is a multifaceted genius, who is highly philosophic, spontaneous, alusive, humanistic and universal. Her flair for language is splendid. Her expression is simple and dignified but poignant enough to convery a complex spiritual idea.

Prof. SYED AMEERUDDIN
Director General
International Poets Academy
MADRAS - 14, INDIA.

Optimistic Poetic Vision

I knew Rosemary Wilkinson recently through Dr. Bapu Reddy. When I read her poems I felt as if I knew her since ages. It is a matter of sheer coincidence that some of her poems echo my own sentiments, fears and apphrehensions.

Rosemary Wilkinson is a poet with convictions. She draws her strength from her religious faith. Her faith in sincere prayers makes her tone optimistic. In these poems - Sacred in Nature - She prays for her fellow men and their well being and the prayers cross the boundaries of her country. For her, writing poetry is not an avocation but a vocation, as serious a vocation as it was for Milton. Some of her poems have a variety of hues and shares of puratanism. In her poem "Mission of Poets" she upholds the responsibility of poets to the nation. She says :

> Poets are the souls of nations
> Who reveal national conscience
> with stark - naked truth
> their only weapon.

She laments at the attitude of her fellow men who get great pleasure in inflicting pain on others. She reminds them that we owe a responsibility to the future generation. We have no right to ravish the holy nature and shed the blood all over the world through wars. The adverse effect of science and technology in playing havoc on the holy nature.

Rosemary Wilkinson records her experience and obstacles as a poet in the poem 'Being' Because of her honesty, because of anguish to expose the truth, she had to encounter "devious venom uncouth' She discards them as 'Creatures' who will meet out their punishment at the hands of God. She condemns the commercialisation of 'religious churches' which are making business out of religion. As a consequence, the society is experiencing a spiritual death.

It is not that her poems highlight only the problems. She has solutions to offer.

Walk as if protected by angels
Talk as if God hears every word
Listen as if life depends on it
Obey as if opportunity comes but once
Care as if no one else could
Heed as if the smallest voice spoke
Speak as if the melody cast the sound
Work as if it were the last day
Sing with a heart full of joy
Play with a heart full of zest
Live with a mind filled with peace,
Then you are a partaker of the holy.

Rosemary Wilkinsons poems are simple and simplicity is the strength. The message is simple, direct hence effective. She deliberately avoids the poetic ornamentations like metaphors and images. Her colloquial diction brings her close to the readers.

When my friend Dr. Bapu Reddy expressed his desire to translate Rosemary's poems into Telugu, I really got involved in the process. I read through the translations every stage. I shared his enthusiasm as well as the anguish. Sometimes, I know, we debated for days to agree on a phrase. The final product is bound to be good as he carved them as a careful craftsman till he achieved the desired threshold levels in aesthetic beauty. Bapu Reddy could do it because he is a poet himself. He made sure that the sheen is not brighter than the original.

I am sure these translations of Rosemary Wilkinson's poems Sacred in Nature - will be received warmly by discerning Telugu readers.

D. Bhargavi P. Rao

TRANSLATION - A CREATIVE EXPERIENCE

I am extremely happy to translate Dr. Rosemary Wilkinson's inspiring Anthology of poems "Sacred in Naure" into Telugu, a language spoken by eighty million Telugu people in India. Telugu is also the mother tongue of millions of Indians living all over the world noteably in such diverse countries as USA, Malaysia, Mauritious, South Africa, U.K. As a member of the World Academy of Arts and Culture, I had the privilege of attending several meetings of the World Congress of Poets and taste the feast of subtle humanistic and scintillating spiritualistic poetry of Dr. Rosemary C. Wilkinson, the Director General of the Academy. Fascinated by the lucidity of her expression as well as the profoundity of throught, I had been thinking of translating some of her poems into Telugu, my mother tongue, for the benefit of the Telugu people who are known for their high poetic sensibility and literary creativity. My dream was fulfilled when she permitted me to translate one of her creative works "Sacred in Nature" and get it released at the XIV World Congress of poets 19-23 August, 1993 at Monterrey, Mexico. Hence this book "Prakrutilo Pavithratha". Contractory to the general belief, translating Rosemery has been creaitve experience for me. I hope my effort will further enrich Telugu Poetry in particular and Indian poetry in general.

I am grateful to Dr. Bhargavi P. Rao, a distinguished scholar in English literature with a brilliant record as a translator, for the willing assistance she extended to me in completing this task. I would like to thank profusely Prof. G.V. Subramanyam, a noted writer and critic for adorning the book with his scholarly introduction. I am particularly grateful to the organisers of the Congress, especially Dr. Alfredo Gracia Vicente, President, Dr. Sonya Garza Rapport, Hony. President and Dr. Bertha Allcea Cantu, Coordinator, XIV WCP for the invitation extended to me to participate in the Congress. I would also like to place on record my appreciation for the encouragement given to me by Dr. Krishna Srinivas, Dr. A. Padmanaban, Prof. Syed Ameeruddin and Dr. Justice S. Mohan the Indian protagomists of "Poetry for Peace", in my literary adventures. I am beholden to Jayam Publications, particularly to Mr. J. Maruthi, Mr. Balaji Jankay for publishing this book and to Vipla Computer Services especially Mr. M. Vijayasena Reddy for printing the book at a short notice.

J. Bapu Reddy

అనుభూతినందించే అనువాదం

అధునిక ప్రపంచ మానవ ప్రవృత్తి, ముఖ్యంగా మూడు పాయలుగా ప్రవహిస్తోంది. ఒక పాయ తాను నివసిస్తున్న జగత్తు తాను, భౌతికంగా అనుభవించటానికే ఉన్నదని భావించే భుక్తివాదం. రెండవపాయ ఈ జగత్తు మానవ ప్రకృతిని పాపంనుండి ప్రక్షాళనంచేసి పవిత్రమైన ఒక దివ్య స్థితివైపు పయనింపజేసే సాధనంగా భావించే సంస్కారణవాదం. దీనినే భక్తివాదమని కూడా అంటారు. మూడవపాయ సర్వభూతాంతరాత్మగా భాసించే సర్వేశ్వరతత్వాన్ని ప్రకృతిలో దర్శించి దానితో తన అస్తిత్వం అభేదమని, అద్వైతంగా దర్శించే అధ్యాత్మికవాదం. ఈ మూడు పాయలకూ చెందిన ఆయా ప్రపంచ దేశాల్లో బలమైన ప్రాతిపదికలున్నాయి. అందులో రెండవ పాయకు మానవ ప్రవృత్తికీ, మార్గానికీ చెందిన సున్నితమైన భావాలను సుందరంగా చెప్పాలని చిన్నిచిన్ని కవితలు వ్రాసిన కవయిత్రి డాక్టర్ రోస్‌మేరీ విల్కిన్ సన్.

'ప్రకృతిలో పవిత్రత' (Sacred in Nature) అనే పేరు ఈ కవితా సంపుటికి ఎంతో ముచ్చటగా కుదిరింది. "చేతులు జోడించి తలవంచి ప్రార్థించు" మని చేసే ప్రబోధంతో ఈ సంపుటి ప్రారంభమౌతోంది. "ఈ లోకాన్ని పునస్సృష్టి చేస్తానని" నడుంగట్టి ముందుకు నడుస్తోంది. దానికి ఉపాయంగా "ప్రపంచాన్ని ప్రక్షాళనం చేయాలి" అని ఉపదేశిస్తున్నది.

"ఈ భూగోళం సృష్టింపబడింది
పరిపూర్ణతకు బింబంగా
మరి మనం పుట్టింది
ఆ పరిపూర్ణతకు ప్రతిబింబంగా"

అని దర్శిస్తున్నది. రచయిత్రి ఏకాంతప్రకృతిలో దేవదూతలను దర్శించింది. ఈ ప్రపంచంలో పవిత్రతను కోరుకుంటున్నది. "ఈ ప్రపంచం పవిత్రమైంది. నీవూ పవిత్రుడివే. పవిత్రతనే సృష్టించు" అని సంస్కరణవాదానికి లేదా భక్తివాదానికి ఒక సమగ్రదర్శనాన్ని సమర్పించింది. "జీవితయాత్ర ముగియగానే భగవంతుని చేరుకుంటాం ఎక్కడినుంచి వచ్చామో తిరిగి అక్కడికే చేరుకుంటాం" అని ఆధ్యాత్మికవాదగవాక్షాన్ని తెరిచి చూపించింది రచయిత్రి. ప్రకృతిలో పవిత్రతను పరిపూర్ణతగా దర్శించి దానిని జీవితంలో సాధించటానికి భగవంతుణ్ణి ప్రార్థించే ఆర్ద్రకవితాప్రవృత్తి ఈ కావ్యంలో నిండుగా దండిగా కానవచ్చే చైతన్యం.

డాక్టర్ జె. బాపురెడ్డిగారు సహజంగా తమ కవితావ్యవసాయంలో ఈ ప్రవృత్తిని తెలుగులో పుష్కలంగా పండించిన మహాకవి. వారి కవితలో మార్మిక, ఆధ్యాత్మిక భావచిత్రాలు బలంగా, అవలీలగా రూపు కడతాయి. వారి కవితాప్రవృత్తికి తగిన ఈ ఆంగ్లకవితలను ఆంధ్రభాషలో అనువదించటానికి పూనుకోనటం బంగారానికి తావి అబ్బినట్లైంది. డాక్టర్ బాపురెడ్డిగారు అటు తెలుగులోనూ ఇటు ఇంగ్లీషులోనూ కవిత్వం వ్రాయగల సవ్యసాచి కావటంవల్ల అనువాదాన్ని కూడా ఆత్మాయత్తం చేసుకోగలిగిన ప్రతిభను ప్రకటించారు.

లఘుకవితలకూ, మినీకవితకూ, హైకూలకూ అనువాదంలో ఛాయానువాదంగానీ, భావానువాదంకానీ బాగా రాణిస్తుంది. పునస్సృష్టిలాంటి తెలుగు సేత కథాకావ్యాలకు, దీర్ఘకవితలకూ అనువుగా ఉంటుంది. ఈ సంపుటిలో లఘుకవితలు, మినీకవితలే ఎక్కువ కాబట్టి ఛాయానువాదాన్ని చేపట్టి బాపురెడ్డిగారు ఔచిత్యంతోపాటు, ఔన్నత్యాన్ని కూడా ప్రదర్శించారు. దానికి ఒక్క ఉదాహరణం చాలు.

మూలం	అనువాదం
The Heavens Parted	
Sending Fourth	
Saintly men	పరలోకాలు
and to complement	తమ పరమపురుషులను
	నరలోకానికి పంపించాయి
their lives	వాళ్ల జీవితాలను
the heavens	పరిపూర్ణం చేయటానికి
united them	వాళ్ళకు కవయిత్రులను
with creative	కళత్రాలుగా జతచేశాయి
Poet Wives	

అనువాదం మూలంలోని భావాన్ని తెలుగులోకి తేటగా తెస్తున్నది. పైపెచ్చు తెలుగు ఛందస్సులోని ప్రాస సౌందర్యాన్ని ఈ కవిత సహజసుందరంగా సమకూర్చుకొన్నది. అనువాదంలోని గడుసరిదనం గురించి మరి రెండుమాటలు. ఇంగ్లీషు లోని Sanitly men తెలుగులో పరమపురుషులయ్యారు. పైకి చూస్తే ఈ తర్జుమా తగినట్లు ఉన్నదా? అన్న అనుమానం వస్తుంది. కాని, తరువాతి చరణాల్లో వారి జీవితాలను పరిపూర్ణం చేయటానికి కవయిత్రులు వారికి భార్యలుగా జతకలుబడ్డారని చెప్పబడింది. ప్రతి మహాత్ముని వెనుక ఒక సృజనాత్మకశక్తి పరిపూర్ణతకు ప్రేరకశక్తిగా ఉంటుందని కవయిత్రి చెప్పదలుచుకున్నది.

ఇంగీషులో **Saintly person** తెలుగులో సాధువు కావాలి, లేదా సన్యాసి కావాలి అనువాదంలో నిజానికి ఆంగ్ల కవయిత్రి భావం అదికాదు. తెలుగులో పరమపురుషుడనే మాటను బాపురెడ్డిగారు కొత్తగా రూపొందించారు. పుణ్యపురుషుడులాగా పరమపురుషుడు కూడా ఒక అనుభవసత్యం. ఆంగ్ల కవయిత్రి అందింపదలుచుకొన్న

భావచిత్రాన్ని తెలుగులో కల్పిస్తాడు పరమపురుషుడు. "పరమ" విశేషణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తుంది. ఇంగ్లీషులోని ' Saintly అనే మాట ఇచ్చే అనుభవచిత్రాన్ని తెలుగులో అందిస్తుంది. పరమపురుషునితో పాటు పరమవనిత కవిత. అంతర్దృష్టితో ఒక్కొక్క శబ్దాన్ని చికిలిపట్టే శిల్పించే డాక్టర్ బాపురెడ్డిగారు మూలకవితలోని జీవచైతన్యాన్ని తెలుగులో భావచిత్రాలనందించే పదాలతో, పదబంధాలతో, సమాసాలతో కల్పించి ఛాయానువాదాన్ని సుసంపన్నం చేశారు.

డాక్టర్ బాపురెడ్డిగారికి ఇంగ్లీషులోనుంచి తెలుగులోకి అనువాదం చేయటం వెన్నతో వచ్చిన విద్యలా కనపడుతుంది. వారు అనువదించిన వ్యవధిలేదు. 'పైకెత్తాలి' వంటి కావ్యాలు అనువాద కళకు అక్షరోదాహరణాలు. తెలుగులో ఎంత అవలీలగా వ్రాయగలరో ఇంగ్లీషులోకూడా అంత ఆత్మీయంగా కవితను ఆవిష్కరించగలరు. In Quest of Harmony', 'Longing for Life', 'Urn of Love', 'Loving is Living' వారి ఆంగ్లకవితలకు ముత్యాలహారాలు. 'ప్రకృతిలో పవిత్రత', డా.జె.బాపురెడ్డి అనువాద రచనాధారాశక్తికి అమూల్యమైన ఉపాయనం.

"నిజమైన కవిత్వం మానవాళికి దేవుడిచ్చిన వరం" అలాగే అనువాదం కూడా. అనుభూతిని అక్షర రూపంలో అందించే అనువాదాన్ని రూపొందించినందుకు ఆప్తమిత్రులు డాక్టర్ బాపురెడ్డిగారికి హృదయపూర్వకాభినందనలు !

హైదరాబాదు
7-8-1993

జి.వి. సుబ్రహ్మణ్యం
Prof. G.V. Subrahmanyam
University of Hyderabad
India

ఇందులో....
Contents

	Page No.
We Make It So మన చేతుల్లోనే ఉంది	1
God's Love దైవ కటాక్షం	11
What Else ? ఇంకేమివ్వను	11
First Fruits తొలి ఫలాలు	13
As If ఉపమానం	15
Let the Tears Fall కన్నీరు కారనీ	17
Trees చెట్లు	19
These are Days ఇదేమి కాలము	19
Evolutionary Perfection పరిణామ పరిపూర్ణత	19
Girls are Saying అమ్మాయిల నివేదన	21
Praise God దేవుణ్ణి స్తుతించు	21

Whenever I Meet 23
నేను కలిసినప్పుడల్లా

In The Solitude 25
ఏకాంతంలో

Natal Day 27
జన్మ ఘడియ

Soul Echo 29
ఆత్మ ప్రతినాదం

God's Blessing 31
దేవుని దీవెన

What Else But Return 31
తిరిగి వెళ్లక తప్పదు

I Do For You 33
నేను నీకు చేయగలిగిందల్లా

We Dont Need your Sexual Resume 33
నీ శృంగార సంగ్రహం మాకక్కరలేదు

The Lone Figure 35
ఒంటరి చిత్రం

Behold This Man of 33 years 37
ఈ ముప్పది మూడేళ్ళ వాణ్ణి చూడండి

Follower 39
అనుచరుడు

More Things 39
అధికాంశాలు

Save Me Your Best 39
నీ అమూల్యమైనది నాకోసం దాచి ఉంచు

I Think 41
నా భావన

The Earth 41
ఈ ప్రపంచం

Let the Earth Sing 43
ప్రపంచము పాడుకోనీ

Modern Techonology 45
ఆధునిక సాంకేతిక విజ్ఞానం

Petition 45
విన్నపము

Iron Workers of America 47
అమెరికాలో ఉక్కు కార్మికులు

Long Lines at Dmv 49
సుదీర్ఘ నిరీక్షణ

The Privilege 49
విశేషాధికారం

Golden Jubilee 51
స్వర్ణోత్సవం

Parturition 51
అవతరణ

Being 53
కవితా జీవి

Little Girl 55
చిట్టి పాప

Become a Living Temple 57
నీవొక సజీవ మందిరం కావాలి

Return 57
తిరిగి రావటం

Our Memory 59
జ్ఞాపక శక్తి

This is The Chair 59
ఈ కుర్చీ

Proof 59
రుజావు

Long Long Ago 61
అనగా అనగా

Spirituality 61
ఆధ్యాత్మికత

And Then If 63
అలా జరిగితే

When People Hurt 63
బాధించే వాళ్లు

Commission in Dialogue 65
సంవాద ప్రాతినిధ్యం

In California 65
కాలిఫోర్నియాలో

Twice Now 67
ఇప్పటికే రెండుసార్లు

On Being Human 69
మానవ ధర్మం

The Bond 71
బంధం

And You Appeared 73
నీవు ప్రత్యక్షమైనావు

How Can I Rest in Thee My Lord ? 75
ప్రభూ ! నేను నీలో లీనమయ్యేదెలా ?

How is This 77
ఏమిటీ వింత

Poetry is 79
కవిత అంటే

A Nation 81
దేశమాత

The Angels 81
దేవదూతలు

Women 83
మహిళలు

What God wants 85
దేవుడు కోరేదేమిటి

Mission of Poets 85
కవుల ఆశయం

✧✳✧

ప్రకృతిలో పవిత్రత

SACRED IN NATURE

Look around the temple to see
The sick selfish with greed,
And malice abounding among the young –
Mesmerized on drugs of "leave me alone"
What has happened to disciples,
And virtue, prophets of old?
Do they exist only on paper?
Where are the poets of truth
Not the kooks that Plato threw out?
A poet has a special calling
By God to come forth
Proclaim to the world ...

Holy? Who wants to be holy?
Bring on the homos, lesbians,
Abortions, atrocities between nations !
All this mire we are comfortable in ...
One or two super powers
Talking to each other like the rich
Using media for top-most power,
Oil men, and labour
Outdoing them all.
Let us have a halt soon
When the bubble bursts
To start over, build a new,
Erase the past, we can make it so!

మన సమాజ మందిరం చుట్టూ తిరిగి చూడు
రోగులు కూడా దురాశతో స్వార్థపరులవుతున్నారు
మత్తుమందుల్లో మమ్మ వదిలేయండి
అంటున్న
యువతలో దుర్బుద్ధి ఉరకలేస్తూంది.

శిష్యులేరి? సుగుణాలేవి ?
ప్రాచీన ప్రవక్తలేమైపోయారు ?
వారి అస్తిత్వం కాగితాలమీదేనా ?
సత్య ప్రబోధకులైన కవులేరీ ?
ప్లేటో నిరసించిన పిచ్చి కూతగాళ్లు కాదిపుడు కావలసింది
నిజాన్ని నిర్భయంగా ప్రకటించడం
దైవం కవులకు విధించిన విధి.

పవిత్రతనా !
పవిత్రులం కావాలి కాంక్షించేదెవరు
స్వలింగసంపర్కాలు
గర్భస్రావాలు, కుతర్కాలు
దేశాల మధ్య దౌర్జన్యాలు
ఈ పాపపంకిలంలో మనం పరవశిస్తున్నాం
ఆగర్భ శ్రీమంతులు ప్రచార సాధనాలతో
అధికారం చెలాయిస్తున్నట్లే
ఒకటి రెండు అగ్రరాజ్యాలు
పరస్పరం పొత్తు కూడుతున్నారు -
చమరుదొరలు, శ్రామికులు
అందరినీ మించిపోతున్నారు
ఇదంతా మనం ఎదుర్కోవాలి
అహంకారం అంతం అయిపోగానే
గతాన్ని తుడిచివేసి
నూతన చరిత్ర నిర్మించడానికి
తిరిగి నడుం బిగించాలి -

But how can that come about?
With men hating all nations,
Save their own. Men hating,
Women coming forward to break
The patterns of wars of old.
Henry VIII only knew a boy
Had to rule with a crown :
Fate not complying to
His command. It is hard
To let go of one's will
To seek a new path
With all nations holding hands.
But : we can make it so.
Who shall come forward then to say,
"I shall make the world re-born"?
Forge machinery to free all men
For the pursuit of poet, painter, musician.

ఐతే ఇదంతా సాధ్యపడేదెలా?
తమ దేశాన్ని తప్ప
తక్కిన దేశాలను ద్వేషించే దుర్మతులున్నప్పుడు
గతకాల యుద్ధ సంస్కృతిని త్రెంచి వేయడానికి
పురోగమిస్తున్న స్త్రీలను ద్వేషించే
పురుష పుంగవులున్నప్పుడు
సంస్కరణం సాధ్యపడేదెలా!

ఎనిమిదవ హెన్రీకే తెలుసు
పసివాడు ముకుటం ధరించి
పరిపాలించాలని
తన ఆదేశాలను
విధి పాటించకపోయినా
జాతులన్నీ చేతులు కలిపి
పూనిన నూతన పథాన్వేషణ దీక్షను
భంగం చేయడం బాధాకరం
అయినా మన సంసకల్పాన్ని నెరవేర్చుకోగలం
కాని
"ఈ లోకాన్ని పునః సృష్టిచేస్తానని"
ప్రకటించడానికి ముందుకు వచ్చే వారెవరు
మనుషులందరిని బంధ విముక్తుల్ని చేసి
కవులు, కళాకారులు, గాయకులుగా తీర్చే
యంత్రాంగాన్ని రూపొందించు!

Round up the 175 nations
On the earth into re-birth :
World food distribution, fresh fish waters for all
Energy humming, pollution stifled.
Each culture sharing with another
Having stamped out wars and blood.
We have so much to learn from each other !
At this point in nuclear evolution –
We *must* make it so.

Is it a dream to think can
Change the whole system when
All the statesmen are lawyers
Who with the doubletalk choke
Us with waste and lies and
Think only of themselves !
Whereas when they took office
They were to *serve* with new ways,
Use their minds to create a new state,
One of many who *serve* each other.
Mother Earth is one. How she is
Served best, is the goal we run !
We make it so.

ఈ భూమి మీది 175 దేశాలను
సమీకరించి వాటికి క్రొత్త రూపం సంతరించు
ప్రపంచమంతటికీ ఆహారపంపిణీ
తాజా మంచినీరు అందరికీ
ఇంధనశక్తి ఝుంకారనాదం, కాలుష్య నిరోధం
పరస్పరం తోడుపడే సంస్కృతి వర్ధిల్లే
రణరహిత, రక్తపాత రహిత
లోకాన్ని ఆవిష్కరించు !
ఈపరమాణుశక్తి పరిణామదశలో
పరస్పరం మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది.
అలా జరిగేటట్లు మనం చేయవలసి ఉంది.

మన లీడర్లు ప్లీడర్లుగా మారినా
సమాజవ్యవస్థను మార్చాలనుకోవటం
పట్టి కల
శూన్య హస్తాలతో
శుష్క వాగ్దానాలతో
పచ్చి అబద్ధాలతో
మనలను ఉక్కిరి బిక్కిరి చేసే స్వార్థపరులు వారు
ప్రమాణ స్వీకారం చేసినప్పుడు
వారు మనల్ని సరికొత్త రీతిలో ఉద్ధరిస్తారని
సరిక్రొత్త సమాజనిర్మాణం కోసం
సమాలోచన చేస్తారని ఆశించాం
అవును
వారు ఒకరినొకరు ఉద్ధరించుకుంటున్నారు
లోకమంతా మన ఏకైక మాతృభూమి
ఆమె సంపూర్ణ సంక్షేమ సాధనం
మన లక్ష్యం కావాలి
నిజంగా అలా మనం చేయగలగాలి.

If all our energy to do wrong
Is set to reap benefit for all;
Pool our knowledge – *all* go to the moon !
Think of what a world that would be
For future generations we owe responsibility !
Think of all the wealth, education,
Natural resources, precious waters
To safeguard, build a pure temple
Clean up this earth – each pulling
His/her own weight !
Tomorrow we can change it all –
We have it within our power –
For : every day, we make it so !

చెరుపు చేసే మన శక్తినంతా
అందరి ఆనందం కోసం వినియోగిస్తే
అందరి విజ్ఞానాన్ని అనుభవాన్ని
సమీకరిస్తే
అందరం చేరుకుంటాం అందాల జాబిల్లిని
ఎంతటి మనోజ్ఞ ప్రపంచమో అది ఊహించుకో !
భావి సంతతికి మనం
బాధ్యులమని తెలిసికో!
చదువులూ సంపదలూ
సహజవనరులూ, అమూల్య సాగరాలు
అన్నీ ఈ లోకాన్ని
పరిశుద్ధమందిరంగా మలిచి రక్షించడానికే అని
మనసారా విశ్వసించు.
అబాలగోపాలం
తమ శాయశక్తులను సమీకరించి
ప్రపంచాన్ని ప్రక్షాళనం చేయాలి!
రేపే మన మిదంతా మార్చేయగలం
అదంతా మన చేతుల్లోనే ఉంది
అనునిత్యం మనం అలా చేయవలసి ఉంది.

•••

GOD'S LOVE

God's love is manifested
        through God's poets.
Loving God is knowing God,
        and all that we need
        to know while on this earth

WHAT ELSE ?

What else is my life
        is there, Lord,
        but to give you glory ?
The glory is God's.
He made me what I am.

దైవ కటాక్షం

దైవ కటాక్షానికి ప్రత్యక్ష సాక్ష్యాలు
దేవుడు సృష్టించిన కవులు
దేవుణ్ని ప్రేమించడమే
దేవుణ్ని తెలుసుకోవడం
ఈ ప్రేమతత్వమే మానవ జీవిత పరమార్థం

•••

ఇంకేమివ్వను

ప్రభూ ! నా జీవితంలో నీ కివ్వడానికి
నా దగ్గర ఇంకేముంది
నిన్ను మనసార కీర్తించడం వినా !
నన్ను ఈ తీరుగా మలచిన శిల్పి
ఈ ఘనతంతా నీదే !

•••

FIRST FRUITS

5 A.M.

My first thoughts on awaking
are of you
My first lips parting are in
praise of you
My first hearing is the glory
that I share
With the thousands who
give you honour.
I ask for the wisdom
of your ages
For the humility that you
bestow on power;
To walk on your earth
with reverence
To lift your veil with
the parting sun
To love you as you love
the earth you created.

తొలి ఫలాలు

ఉదయం 5 గంటలు

ఉదయాన లేవగానే
నా ఎదలో కదలాడే తొలి ఊహలు నీవే
నా పెదవి విప్పగానే పలికే పాట
నుతించేది నిన్నే
నేను తొలుదొలుత వినేది
అశేష జనావళి నీ కర్పించే నివాళి
అందరితో గళం కలిపి నేనాలపించే
నీ మహిమాన్విత గీతావళి –
నేను అర్థించేది
నీ జగత్తులో సగౌరవంగా సంచరించడానికి,
అస్తమించే సూర్యకిరణాలతో
నీ మస్తకం మీది ముసుగు తొలగించడానికి
నీ సృష్టిని నీవు ప్రేమించినట్లే
నిన్ను ప్రేమించడానికి
నీ యుగ యుగాల రాశీ భూత విశుద్ధ బుద్ధి బలం
మానవజాతికి ప్రసాదించుమని –

•••

AS IF

Walk as if protected by angels
Talk as if God hears every word
Listen as if life depends on it
Obey as if opportunity comes but once
Care as if no one else could
Heed as if the smallest voice spoke
Speak as if melody cast the sound
Work as if it were the last day
Sing with a heart full of joy
Play with a heart full of zest
Live with a mind filled with peace,
Then you are a partaker of holy.

ఉపమానం

దేవదూతలు రక్షకులై
నీ వెంట ఉన్నట్లు నడువు
దేవుడే నీ ప్రతిమాటా
శ్రద్ధగా వింటున్నట్లు నుడువు
చెప్పేది జీవిత రహస్యమైనట్లు వినిపించుకో
వచ్చిన అవకాశం తిరిగి రాదన్నట్లు ఉపయోగించుకో !
మరెవరికీ సాధ్యం కానట్లు ఆదరించు
అంతర్వాణియే ఆదేశిస్తున్నట్లు లక్ష్యపెట్టు
శబ్దాన్ని సంగీతమే స్వరపరచినట్లు సంభాషించు
అదే ఆఖరి రోజు అయినట్లు శ్రమించు
ఆనందం నిండిన గుండె విప్పి పాడుకో
ఆవేశం నిండిన మనసు విప్పి ఆడుకో
శాంతి సంభరిత చిత్తంతో జీవించు
అప్పుడే నీవు పరమ పవిత్రానుభూతిలో
అవుతావు భాగస్వామివి.

•••

LET THE TEARS FALL

(if animals could they would)

When the tears come
take your pen –
write it out
now and then.

Behold your heart
on living paper –
do not seal it
with a stapler.

Allow it to flow,
and calm within
will soon arise –
peace begin.

కన్నీరు కారనీ !

(కార్చగలిగితే బింతువులైనా)

కన్నీరు కారినప్పుడు
కలం పట్టుకో !
అప్పటికప్పుడు దాన్ని
అక్షరాలుగా మలచుకో !

సజీవమైన కాగితం మీద
నీ హృదయాన్ని తిలకించు
కాని దాన్ని మేకులు కొట్టి మూసేయకు
స్పందనంతో దాన్ని పారనీ
సత్వరమే తన అంతరాంతరాళాల్లో
స్థిమితం నెలకొంటుంది
శాంతి ఉదయిస్తుంది.

•••

TREES

What do I see in old tall trees ?
        The credulity of old laws ?
What do I see in their symmetry ?
        – I see calm, quiet, peace within
        – I see green
        – I see hard, strong bark, pride theirin.

THESE ARE DAYS

These are days in which
        it is hard to get born.

EVOLUTIONARY [illegible] ION

Earth was created perfect –
we are born to reflect that perfection.

చెట్లు

నిటారుగా నిల్చిన
ఈ పురాతన ఉత్తుంగ వృక్షాలలో
వ్యక్తమయ్యేదేమిటి ?
సనాతన ధర్మాల విశ్వసనీయత
వాటి అవయవానురూపత్వములో
స్పష్టమయ్యేదేమిటి?
నిశ్చలత, నిర్మలత, అంతర్గత ప్రశాంతత
నాకు కనిపిస్తుంది
వాడిపోని పచ్చదనం
దృఢమైన బెరడులాంటి ఆత్మగౌరవం
వాటిలో నాకు స్ఫురిస్తుంది.

...

ఇదేమి కాలం!

ఇది గడ్డు కాలం
ఈ రోజుల్లో పుట్టడమే
కష్టసాధ్యమవుతున్నది –

...

పరిణామ పరిపూర్ణత

ఈ భూగోళం సృష్టింపబడింది
పరిపూర్ణతకు బింబంగా
మరి మనం పుట్టింది
ఆ పరిపూర్ణతకు ప్రతిబింబంగా.

...

GIRLS ARE SAYING

Girls are saying
Respect my body
So no pain or sorrow
Will come tomorrow.

PRAISE GOD

When you awake in the morn
    do you say: Lord God of hosts –
Holy, holy, holy
    all earth is filled with your glory ?

The heavens sing in praise –
    join with them
Cherubim, Seraphim, and all the thousands
    who sing without ceasing,
Always, day – night : holy, holy, holy.

అమ్మాయిల నివేదన

అమ్మాయిలు అంటున్నారు -
"రేపు మేము ఆయాస ప్రయాసలకూ
దుఃఖాలకు దూరంగా ఉండడానికి
మా శరీరాలను గౌరవించండి" అని

•••

దేవుణ్ణి స్తుతించు

ప్రొద్దున నీవు మేల్కొనగానే
"ఓ భగవంతుడా ! అతిథేయులకు అధిపతుడా !
పవిత్రాతిపవిత్రమైన ఈ ప్రపంచమంతా
నీ దివ్య వైభవంతో నిండి ఉంది"
అంటూ స్తుతిస్తున్నావా!

స్వర్లోకాలు అతన్ని కీర్తిస్తున్నాయి
నిరంతరం భగవద్గీతి ఆలపించే దివ్యజ్ఞానులతో
గరుడ గంధర్వాది భక్త కోటితో కలిసిపో
అహోరాత్రులు
ఆ పవిత్రాతిపవిత్రగానంలో నీ గొంతు కలుపుకో.

•••

WHENEVER I MEET

Whenever I meet an angel
   I know it somehow,
It is the calm demeanour
   And the open heart.

Whenever I notice an angel
   I sense it from afar,
It is the rapture I feel
   And the fleeting happiness ......

నేను కలిసినప్పుడల్లా

నాకు ఓ దేవదూత కనిపించినప్పుడు
నేనెలాగో గుర్తుపడతాను
ఆ ప్రశాంత వైఖరి
ఆ విశాల హృదయం
నాకు గుర్తులు -
నేను దేవదూత ఉనికిని
ఎంత దూరంలో ఉన్నా గ్రహిస్తాను
నాకు కలిగే తన్మయతా భావమే
సద్యోజాతానందమే
నాకు సంకేతాలు.

•••

IN THE SOLITUDE

In the solitude of old trees,
wet green ivy
blows in the slight breeze,
and the moving wind
brushes your face
with cooling fog
neath high eucalyptus,
scrub oak, white pine, –
here where no one walks
and the ground remains holy.

ఏకాంతంలో

పురాతన వృక్షాల
ఏకాంత సన్నిధిలో
చెమ్మగిల్లిన పచ్చని తీగెలు
మెత్తని పైరగాలిని పట్టుక ఊగుతున్నాయి
తరగలెత్తే పవనం
చలచల్లని పొగమంచుతో
నీ ముఖ ప్రక్షాళనం చేస్తుంది
నీలగిరి తైలతరుచ్ఛాయల్లో
కురచ టేకు చెట్ల నీడల్లో
తెల్లని దేవదారు వృక్షాల క్రింద
జన సంచారం లేని
ప్రశాంత పవిత్ర క్షేత్రంలో . . .

•••

NATAL DAY

See rain, see it fall
   cars splashing –
Chinese magnolia blossoms
   Sturdy to rain and wind –
Feel the crocus peeking through
   know that it is spring
Still a cool in the air
   logs burning for warmth
Winter still loaming
   in one final fling
Know that soon summer
   will follow all of this
but first bursts Feb. 21st,
   day of first breath
Too young for summer,
   too old for winter
Blessed moment of birth.

జన్మఘడియ

వర్షాన్ని చూడు
అది హెూరుగా కారు మీద చిమ్మడం చూడు
వానలో గాలిలో పుష్టిగా
చైనా చేమంతులు విరియడం చూడు
పసుపు రేకులు తొంగి తొంగి చూస్తుంటే
వసంతం వచ్చేసిందన్నమాట
గాలిలో ఇంకా చల్లదనం తేలుతూ ఉంటే
కర్రమొద్దులు కవోష్ణం కోసం కాలుతూ ఉంటే
హేమంతం ముద్ద కట్టుకొని
తుది విసురు విసురుతుంటే
వెను వెంటనే గ్రీష్మం వస్తుందన్న మాట
అయితే ప్రప్రథమం చిట్లిపడేది
ఫిబ్రవరి ఇరువై యొకటవ నాటి తొలి శ్వాస
గ్రీష్మం అనడానికి వీలులేనంత చలచల్లనది
హేమంతమూ అని కూడా అనలేనంత వెచ్చ వెచ్చనిది
ఆ ధన్యమైన జన్మ ఘడియ.

•••

SOUL ECHO

I am here in the madrone
  and manzanita
At the 3000 ft. elevation
  with tall pines
Cedars, oaks, dogwood who sway
  with thrust of wind,
Some askew and quite imperfect
  like nature and men.
I am at home here apart
  and part of the still –
My soul echoes its peace
  and I am one with all of this.

ఆత్మ ప్రతినాదం

నేను నిత్యహరిత ఫలభరిత వనాలలో
మూడువేల అడుగుల ఎత్తుమీద
వీచే గాలిలో తలలూచే
చెట్ల చెంత ఉన్నాను

పొడువైన సరుగుడు చెట్టు
భూరి బూరుగు వృక్షాలు
దృఢమైన టేకు మ్రాకులు
రంగు రంగుల పూల తరువులు
కొన్ని పరిపూర్ణ రూప రేఖలతో
ప్రకృతి వోలె పురుషుల వోలె
స్పందిస్తున్నాయి -

శబ్దంలో, నిశ్శబ్దంలో భాగమై
నేనిక్కడ సుఖంగా ఉన్నాను
నా ఆత్మ తన ప్రశాంతతను
ప్రతిధ్వనిస్తుంది.
నా తనువు ఈ సమస్త వాతావరణంలో
సంలీనమై పోతున్నది.

•••

GOD'S BLESSING

(a step beyond Keats)

We ask for God's blessing.
We ask for each of our children.
It is all that we need to do,
All that we need to survive.
For if each of us merits God's blessing –
We cannot ask for more –
for then we shall have everything.

WHAT ELSE BUT RETURN

We yearn
to return
whence we came.

దేవుని దీవెన

(కీట్సు కంటె ఒక అడుగు ముందు)

మనం దేవుని దీవెనలు అర్థిస్తాం
మన ప్రతి బిడ్డ కోసం మనం ప్రార్థిస్తాం
అంతే మనం చేయవలసింది కూడా
మనం బ్రతికి ఉండడానికి కావలసింది అంతే
ఎందుకంటే మనం దేవుని కృపకు పాత్రులమైనప్పుడు
ఇక మనం అడగవలసిందేమీ ఉండదు
మనకప్పుడు అన్నీ ఉన్నట్లే కాబట్టి.

•••

తిరిగి వెళ్ళక తప్పదు

మన తపన
ఎక్కడి నుండి వచ్చామో
అక్కడికే తిరిగి వెళ్ళాలని.

•••

I DO FOR YOU

I do for you
to show my love
which is my giving.

Your giving is
sharing your love
by your doing.

WE DON'T NEED YOUR SEXUAL RESUME

We don't need your sexual resume
It is separated from our agenda of the day

We tried merging it with other categories
Or placing it among your accomplished glories

But it defied the confinement thereof
Which we thought belonged only to your beloved

So forgive us on this score you see
It isn't that we discount extra-curricularly

We haven't the software to contain this bit
Perhaps you can find another who demands it.

నేను నీకు చేయగలిగిందల్లా

నీకు నేను చేయగలిగిందల్లా
నా ప్రేమాభిమాన ప్రకటనమే
అదే నా వితరణ
నీవు నాకిచ్చేదల్లా
నీ ప్రేమను నాకు పంచిపెట్టడమే
అదే నీ విధి నిర్వహణ -

...

నీ శృంగార సంగ్రహం మాకక్కరలేదు

నీ శృంగార సంగ్రహం మాకక్కరలేదు
అది మా చర్చావిషయ పట్టిక నుంచి తొలగించాం
దాన్ని వేరే వర్గాలలో కలపడానికి యత్నించాం
లేక, నీకు సాధించిన ఘనతల్లో చేర్చాలని చూశాం

అది వాటి పరిధిలోకి కూడా రావటం లేదు
బహుశా అది నీ ప్రియురాలికే చెందుతుందేమో!
అందుకు మమ్మల్ని క్షమించాలి
మేము నీ పాత్యేతర ప్రణాళిక ప్రాముఖ్యాన్ని
తక్కువగా చూస్తున్నామని కాదు
అది ఇమిడే కంప్యూటర్ మాకు లేదు అంతే
బహుశః అది అక్కరున్న వారు కూడా
నీకు లభించవచ్చు.

...

THE LONE FIGURE

Carved into the wood
The body sags forward
Pressure to the knees
Is exceedingly great ......

What great suffering
Caused all this ?
What great remedy
To right it all ......

ఒంటరి చిత్రం

కొయ్యతో చెక్కిన మనిషి ఒడలు
ముందుకు వాలి పోతున్నది
అతని మోకాళ్ల మీద ఒత్తిడి
మోయలేనంత దండిగా ఉంది. . . .

ఏ ఎనలేని బాధ
ఇందుకు కారణమైందో !
ఆ బాధలన్నీ నివారించడానికి
గొప్ప తరణోపాయం ఏదో !

BEHOLD THIS MAN OF 33 YEARS

Holding this book I feel my pulse
beat through these pages
describing the scene.

Welts of skin rise exuding blood
from flesh torn and bruised
all over this body.

The pain I feel within my heart
is heavy while tears fall
in unison profuse.

It is well that I can cry
to share in this pain
I cannot bear, in beholding this Man.

ఈ ముప్పది మూడేళ్ల వాణ్ణి చూడండి

ఈ పుస్తకం నేను చేతపట్టుకోగానే
ఆ గ్రంథపుటల్లో వర్ణించబడ్డ దృశ్యాలకు
నా నాడి స్పందించింది.

ఒంటి నిండా తగిలిన గాయాలతో
చిట్లిన కండరాల నుండి
తెగిపోయిన చర్మపుటంచుల నుండి
రక్తం కార్చేస్తున్నది

నా లోలోపల రగిలే బాధ
భరించరాని భారమైపోతుంటే
ఏకస్వర శోకంతో
కన్నీరు కాల్వలై పారుతూంది -
ఆ బాధను పంచుకోవడానికి
నేను కన్నీరు కార్చగలనే కానీ
ఆ మనిషి దురవస్థను భరించలేను.

•••

FOLLOWER

Learn to be a follower
in order to be
placed higher
In God's evolution.

MORE THINGS

More things are wrought by God
than we can comprehend.
Truly what is called for above
is done upon the earth below.

SAVE ME YOUR BEST

Save me your best wine, Lord,
to be with me in days of old.

అ:

భగవంతుని
సృష్టి పరిణామ క్రమంలో
సమున్నత స్థానం కావాలనుకుంటే
అతన్ని అనుసరించడం నేర్చుకో !

...

అధికాంశాలు

దేవుడు సృష్టించిన పదార్థాలు అనేకానేకం
అందులో మనకు గ్రాహ్యము కానివి ఎన్నో
నిజంగా పరానికి కావలసినవన్నీ
ఇహంలోనే సిద్ధిస్తున్నవి

...

నీ అమూల్యమైనది నా కోసం దాచి ఉంచు

స్వామీ నీ దివ్యామృతాన్ని
నాకు దాచి ఉంచు
అవసాన దశలో నా కదే తోడు నీడ.

...

I THINK

I think he takes great pleasure
inflicting pain on others.

THE EARTH

The earth is holy,
you are holy,
create the holy.

నా భావన

సాటి మనిషిని వేధించడమే
అతనికి ఎంతో సంతోషం కల్గిస్తుంది
అని నా కనిపిస్తుంది.

•••

ఈ ప్రపంచం

ఈ ప్రపంచం పవిత్రమైంది
నీవూ పవిత్రుడవే
పవిత్రతనే సృష్టించు

•••

LET THE EARTH SING

Let the earth sing
    a thousand praises
Let the earth raise
    a thousand songs
    to the Lord.

Let all the flowers blossom
    a thousand colours strong
Let all the birds and butterflies
    join in glorious praise

For the Lord God is One.
For the Lord God is ours forever more.

ప్రపంచం పాడుకోనీ !

ఈ లోకం లోకేశ్వరుని గూర్చి
వేల వేల కీర్తనలు పాడనీ
ఆ ప్రభువు మహిమల గూర్చి
అగణిత గీతా లల్లనీ !

వెలిసిపోని వేల వేల రంగులతో
పూలన్నీ విరబూయనీ !!
పక్షులన్నీ, సీతాకోకచిలకలన్నీ
ప్రాభవ ప్రశంసలో గొంతు కలుపనీ !
దేవు డొక్కడే అందరికీ
అతడు మనందరి వాడే నిరంతరం
మనవాడే అనవరతం.

•••

MODERN TECHNOLOGY

In his wildest
imagination
A farmer one hundred
years ago
Would not have
dreamed
Of his baby being
born
In the air-in a
helicopter
From an isolated farm
Miles away from
everywhere.
The far-away becomes
the near-by
Linking humanity
in needed miracles.

PETITION

You can smell the rain
in the air
as clouds gather overhead

Why does it not come?
what keeps it away?

We cry from the earth
to heaven
our heads bow low in prayer.

ఆధునిక సాంకేతిక విజ్ఞానం

నూరేళ్ళ క్రితం
ఒక పల్లెటూరి రైతు
కలలో కూడా ఊహించలేనిది జరిగింది
ఎక్కడో అన్నిటికీ దూరంగా
ఏకాంతంగా ఉన్న పొలంలోనుంచి
ఒక హెలికాప్టర్ తుర్రున ఎగిరిపోయింది
అందులోనే అతని బిడ్డ జన్మించాడు ఆకాశంలో
బహుదూరం అనుకొన్నది
ఎంతో దగ్గరైంది
ఆశించిన అద్భుతాలు
మానవకోటిని ముడివేస్తున్నవి.

•••

విన్నపం

నింగిలో మబ్బులు క్రమ్మినప్పుడు
గాలిలో వాన వాసన గుప్పుమంటుంది
అయినా ఎందుకో వర్షం కురియదు
దానిని ఆపేదెవరో తెలియదు
నింగి వైపు చూస్తూ
ఈ నేల మీద మనం విలపిస్తాం
తలలు వంచి వినమ్రతతో ప్రార్థిస్తాం.

•••

IRON WORKERS OF AMERICA

Dizzying heights—
not to these men.

Erecting sky-piercing buildings
are these men.

Brave, copurageous, steady
as the steel they join.

Incredible, say I—
just another floor, say they.

Men, you are poetry in action,
write poems each day
in your heart, as you climb,
as you connect the steel
for all of us :

America cares about you !

అమెరికాలో ఉక్కు కార్మికులు

అవును అవి మనకు కళ్లు తిరిగే ఎత్తులే
కాని ఆ కార్మికులకు కాదు
వాళ్లు నింగిని చీల్చుకపోయే
సౌధాలను నిర్మిస్తున్నారు
వాళ్ళు అతికిస్తున్న ఉక్కు లాంటి
నిబ్బరమైన ధైర్య సాహసోపేతులు వాళ్లు
అద్భుతం! అని నేనంటే
అప్పుడే కాదు మరో అంతస్తు కడతాం
అంటారు వాళ్లు -
కార్మికులారా !
మీరు కర్మయోగ కవితలు
మీరు నిటారు నిచ్చెన మీద
పై పైకి ఎక్కుతున్నప్పుడు
మా కోసం ఉక్కుదూలాలు అమరుస్తున్నప్పుడు
మీ హృదయస్పందనల్లో
నిత్యం సత్య కవితలు వ్రాస్తున్నారు
అందుకే
అమెరికా మిమ్ము అభిమానిస్తున్నది.

•••

LONG LINES AT DMV

(Department Motor Vehicles)

For the driver, it is there
In the waiting say a prayer
For the data and computer
And the consequence of care :
We are the paper generation !

THE PRIVILEGE

Dear Lord, I cannot believe

the privilege you gave me

to breathe on planet Earth.

సుదీర్ఘ నిరీక్ష

సుదీర్ఘంగా నిరీక్షిస్తున్నాం
గమ్యం చేర్చే ఆ చోదకుని కోసం ప్రార్థిస్తున్నాం
అయితే,
కంప్యూటర్, యంత్ర తంత్రాలను
నమ్ముకున్నందుకు పర్యవసానంగా
మన తరం కాగితాలకే పరిమితమైపోయింది.

•••

విశేషాధికారం

స్వామీ! ఆత్మబంధూ
ఈ భూ గోళం మీద జీవించడానికి
నీవు నా కిచ్చిన విశేషాధికారం
నమ్మశక్యం కానిది.

•••

GOLDEN JUBILEE

We give thanks and celebrate life
Sharing and caring such drama;
Each day precious in our eyes,
Each day supported by the other.

During the time fleeting by
We search out the treasured moments
For nothing can be acquired on earth
Unless bestowed by heaven.

Now we raise our cup of thanks
To give honour, glory, praise
To the Lord, our God,
For bringing us together.

PARTURITION

The heavens parted
sending forth
saintly men,

and to complement
their lives
the heavens

United them
with creative,
poet wives.

స్వర్ణోత్సవం

రోజుకు రోజు ఆలంబనంగా
మన కళ్లల్లో అమూల్యంగా దీపిస్తూంది
ప్రతి రోజూ
అలా సాగిపోయే ఈ జీవితంలో పాత్రధారులం మనం
అందుకే, కృతజతా భావంతో
జీవితాన్ని ఒక మహోత్సవంగా జరుపుకుంటున్నాం.
దూసుకు పోయే కాల ప్రవాహంలో
సంచిత క్షణాల కోసం గాలిస్తున్నాం
ఈశ్వర ప్రేరితము కానిదే
ఈ లోకంలో మనం ఏమీ సాధించలేం

మనందరినీ చేరదీసిన
మహిమాన్వితునికి - దేవునికి
కృతజ్ఞతాంజలి ఘటిద్దాం
అతని పూజనీయ వైభవాన్ని స్తుతిద్దాం.

•••

అవతరణ

పరలోకాలు తమ పరమ పురుషులను
పరలోకానికి పంపించాయి
వాళ్ళ జీవితాలను పరిపూర్ణం చేయటానికి
వాళ్లకు కవయిత్రులను
కళత్రాలుగా జత చేశాయి.

BEING

Being a poet, a seeker of the truth,
I encounter devious venom uncouth.

I wondered long about this, sought reason true,
Learned that demons have limited power too.

They are creatures roaming, enjoying free will,
In time their punishment to come will fulfill.

They sinned openly with perfect knowledge then
Unlike the circumstances given to men.

They cannot attack God and his others such,.
Their ill will is exercised only on us.

To keep us from knowing God, you inquire? Yes,
Through fraud, deception, all avenues sans bliss.

Tertullian said "The bad things are their doing,
Never the good" – to enlighten our being.

When recognizing presence of a demon
Whisper the name of Jesus and truly know
Power of the demon is bound, anew.

కవితా జీవి

సత్యాన్ని శోధించే కవిని కావటం వలన
నిత్యం నేను వక్రవికార విషాత్ములను ఎదిరిస్తున్నాను
ఆలోచించి ఆలోచించి అసలు విషయం
తెలుసుకున్నాను
రాక్షసుల శక్తి యుక్తులు కూడా
పరిమితమైనవని గ్రహించాను
వారు యధేచ్ఛగా తిరిగే జీవులు
క్రమేపి వాళ్ల పాపం పండుతుంది.
విధిలేక తప్పు చేసే మానవమాత్రుల వలె కాక
తెలిసి తెలిసి పాపం కట్టుకున్న దయ్యాలు వారు

వారి మాయామర్మాలు దురితాలు
మన మీదనే కాని
దేవుని మీద, దేవదూతల మీద సాగవు
అవును
వారు పచ్చికపటంతో మాయామోసాలతో
సచ్చిదానందం తప్ప సర్వ విధ సాధనాలతో
మనం వెతుకుతున్న దేవునికి మనల్ని దూరం చేస్తారు.
మనకు ఆత్మజ్ఞానం కలిగించడానికి
మహనీయుడు టర్టూలియన్ అన్నట్లు
చెడుపు భగవంతుడు చేయడు
ఎవరికి వారే చేసుకుంటారు"
పిశాచాలు తారసిల్లినప్పుడు
జీసస్ పేరు జపించు
నికృష్ట భూత ప్రేతాల శక్తుల ఆటకడుతుందనే
నిజం తిరిగి తెలుసుకుంటావు –

LITTLE GIRL

Little girl with upstretched arms
me to pick you up –
O so tiny, such a child –
How trusting, you of me, a stranger.

I am glowing all within to think
There exists such a child as this
Seeking love and trust of others
Uninhibited of such danger.

What world have we created for you
Barring outright love and trust?
I approve of yor offer *with my lips*
Just to assure your noticing mother.

But in my heart I want to scoop you up
And thrill to respond to your gesture.
I, stranger to you, want to hold you tight,
Reward you, o precious babe, like no other.

చిట్టి పాప

ఓ పసిపాపా !
నీ చిట్టి చిట్టి చేతులు సాచి
నిన్నెత్తుకొమ్మని నన్ను బతిమాలుతున్నావా
చిన్నారి శిశువా
ఇంత చిన్న పిల్లకు
ముక్కు మొగం తెలియని నా మీద
ఎంత విశ్వాసమమ్మా నీకు !
ప్రమాదాలను లెక్క చేయకుండా
ఒరుల ప్రేమాభిమానాలను ఆపేక్షించే
ఇలాంటి పసివాళ్లు ఉంటారని
తలచుకుంటేనే
నేను లోలోన వెలిగిపోతున్నాను.
నిస్వార్థ ప్రేమ, నిండు విశ్వాసం లేని
లోకాన్ని
నీ కోసం సృష్టించాము ఏం లాభం !
నీ నునులేత చేతులు అందించే కానుకను
నా ప్రేమార్ద్రమైన పెదవులతో స్వీకరిస్తున్నాను
ఇదంతా గమనిస్తున్న నీ తల్లికి
నా పట్ల నమ్మకం కలిగిస్తున్నాను.
కాని నా మదిలో
నిన్ను ఎత్తుకోవాలనీ
నీ అభిమతం తీర్చి ఆనందించాలనీ
నాకుంది
నీకు అపరిచితనైన నేను
నిన్ను నా గుండెకు హత్తుకోవాలనీ
అనితరసాధ్యమైన బహుమతి నీకు ఇవ్వాలనీ
తహతహలాడుతున్నాను.

BECOME A LIVING TEMPLE

Feel the joy enrapturing
depths of your inner self
rising as do the mountains
filled with green trees
and pure white sow,
non-tainted
with the un-holy.

Glory in all this
happiness, ever new
ever fresh, always there—
Glory in it.

RETURN

We return to God,
after this passage,
from whom we came.

నీ వాక సజీవ కావాలి

పచ్చ పచ్చని చెట్లతో
మచ్చలేని తెల్లని మంచుతో నిండి
అపవిత్రతా కళంకము లేని
పర్వతాల వలె ఎదిగిపోతూ
నీ అంతరాంతరాళాలను పరవశింపజేసే
ఆనందాన్ని అనుభవించు

ఈ పూర్ణానందానుభూతిలోనే
ఘనతర వైభవం ఉంది
ఈ నిత్యనూతన నవనవోన్మేషానందంలోనే
నిరంతరశోభ ఉంది.

...

తిరిగి రావటం

ఈ జీవిత యాత్ర ముగియగానే
భగవంతుని చేరుకుంటాం
ఎక్కడి నుంచి వచ్చామో తిరిగి
అక్కడికే చేరుకుంటాం.

...

OUR MEMORY

Our memory contains only this :
The good that we sow
Comes back in goodness to us.

The ill that we sow
Comes back ill to us.

THIS IS THE CHAIR

This is the chair
Mom sat in to crotchet.
She made everything,
even bouquets.

PROOF

Proof of the perfection
of God
is found in
every flower.

జ్ఞాపకశక్తి

“మనం మంచిని విత్తితే
అది మంచితనమై వచ్చి మనకు మేలు చేస్తుంది
చెడును మనం విత్తితే
చెడుగానే పెరిగి వచ్చి మనకు చెరుపు చేస్తుంది”
మన జ్ఞాపకశక్తి అందించే అనుభవం ఇదే -

•••

ఈ కుర్చీ

అమ్మ కూర్చున్న కుర్చీ ఇదే
దాని పట్ల ఆమె కెంత దురభిమానమో!
ప్రతిదీ ఆమె ఇక్కడే చేసేది
పూల గుత్తులతో సహా!

•••

రుజువు

ప్రతి పుష్పంలోనూ
పరమాత్ముని పరిపూర్ణతకు
రుజువు వికసిస్తుంది.

•••

LONG LONG AGO

Has it been so long ago
That we threw to the winds
Our minds mindful of God ?

How can we recall it all :
Our obedience to authority
Our respect for age and tradition ?

We cannot suffer the high price
Of losing the foregoing thereof –
Even if our tears flood the lands,
No more rainbows behold ?

SPIRITUALITY

Spirituality is dying
because churches are making
a business of religion.

అనగా అనగా !

దైవ చింతనతో నిండిన మన గుండెలను
గాలికి వదిలేసి ఎన్నాళ్లైందో !
ప్రమాణాలపట్ల మనకుండే విధేయత
పెద్దల పట్ల, సనాతన సంప్రదాయాల పట్ల
మనం చూపించిన గౌరవ మర్యాదలు
మళ్లీ అవన్నీ గుర్తు చేసుకోవడం ఎలా!

సదరు సంస్కారాలను కోల్పోయి
మనం పడ్డ నష్టాన్ని భరించలేం
ఈ నేలంతా మన కన్నీళ్లతో
పరదలెత్తినా
ఇక ఏ హరి విల్లూ మనకు అగుపించదు.

ఆధ్యాత్మికత

ఆధ్యాత్మికత అడుగంటిపోతూంది
చర్చి గుడులు మతాన్ని
వ్యాపారంగా మార్చేస్తున్నాయి

AND THEN IF

And then if all the multimillionaires
give jobs to the poor
Poverty will disappear –
evermore.

WHEN PEOPLE HURT

When people hurt
they exude hurt
When people are in peace and love
they exude such.

అలా జరిగితే

మరి కోటీశ్వరులందరూ
కూటికి లేని వాళ్ళకు
ఉద్యోగాలు కల్పిస్తే
హేయమైన దారిద్ర్యం
మాయమైపోతుంది.

•••

బాధించే వాళ్లు

బాదించడం మొదలు పెట్టిన వాళ్లు
అందరికీ హానే చేస్తారు
ప్రేమభావం, శాంతితత్వం కలిగిన వాళ్లు
వాటినే వారు సర్వత్రా వెలిగిస్తారు.

•••

COMMISSION IN DIALOGUE

The Lord desires you to give blessings
"Praise and bless the Lord?" I ask.
Yes, for this you were born.

IN CALIFORNIA

There are miles and miles of farms
So many and many a stomach warms.

సంవాద ప్రాతినిధ్యం

ఈశ్వరుడే నిన్ను ఆశీర్వదించుమంటున్నాడు
" భగవంతుణ్ణి కీర్తించి దీవించమనే
నిన్ను నేను అభ్యర్థిస్తున్నాను
అవును - అందుకే నీవు జన్మించింది.

•••

కాలిఫోర్నియాలో

మైళ్లకు మైళ్లు విస్తరించిన కేదారాలు
లెక్కలేని డొక్కలకు
తృప్తి కలిగించే వెచ్చందనాలు

•••

TWICE NOW

Twice now in the morning dawn
I have beheld a new light calm
The presence of someone consoling me
Lifting me above all reality
I was truly somewhere else, lo
And some place that I want to go
I felt the presence of beauty there
Likes of which I surely dare
Not describe, nor tell of such happiness
which filled my soul in new joy and bliss
Will this come again to me
A part of many happenings to come
From the Lord, I ask,
Part of eternity in mask ?

ఇప్పటికే రెండు సార్లు

ఇప్పటికి రెండు సార్లు నేను
అరుణోదయంలో
ప్రశాంత కాంతి పుంజాన్ని దర్శించాను
నన్ను ఓదార్చే ఎవరి సన్నిధిలోనో ఉన్నట్లు
వాస్తవాతీత స్థితిలోకి నన్ను ఎత్తుతున్నట్లు
అనుభూతి పొందాను -

నిజంగా నేనెక్కడికో చేరుకున్నాను
ఓహెూ! అది నేనెన్నాళ్ళనుంచో కలలు గన్న
చోటని తెలిసికొన్నాను -

ఒక అపూర్వ సౌందర్య సాక్షాత్కారం
జరిగింది నాకక్కడ
నా ఆత్మను మహోదానందంలో ముంచెత్తిన
ఆ అనుభూతిని అభివర్ణించలేను
తిరిగి అటువంటి అవకాశం నాకు వస్తుందా !
రావాలనే అనుదినం నిరీక్షిస్తున్నాను
దేవుని కృపతో సంభవించే
అనేకానేక సంఘటనల్లో ఒకటిగా
నిగూఢమైన అనంత సత్యావిష్కరణంలో
ఒక భాగంగా
వస్తుందనే నిత్యం ఆశిస్తున్నాను.

...

ON BEING HUMAN

Rains slant in faces
Snow covers houses
Sands bake in the sun
Waters crest in waves

Man serves as human
Sorrow is his ......
Happiness is his ......
His glory is human

To breathe is human
To be rich/poor is human
To love is to be human

To be fulfilled is human
To create is to be human
What else matters –
But being human ?

మానవధర్మం

వాన ముఖాల మీద చిమ్మేస్తుంది
మంచు ఇళ్ళను కప్పేస్తుంది.
ఇసుక ఎండలో దహిస్తుంది
నీరు అలలతురాయి ధరిస్తుంది.

మనిషి మానవత్వాన్ని ఆచరిస్తాడు
సుఖదుఃఖాలు అనుభవిస్తాడు
మానవత్వమే అతని వైభవం

ఊపిరి పీల్చడం మానవ నైజం
ధనికుడు గానో దరిద్రుడుగానో
బ్రతకడం మానవ నైజం
ప్రేమించడం మానవధర్మం
తృప్తి చెందడం మానవధర్మం
సృష్టి చేయడం మానవధర్మం
మనిషి కావడం కంటే మించింది
మరేముంది?

•••

THE BOND

Who of us comprise this bond
this bond of eternal love ?
Have we met before, loved before,
through ages long hallowed ago ?

This bond is unlike the material glue
but joins us closely
Apart from the crowd, into,
into a community of God.

Is pure love sent from above
to those chosen from among the stars?
For those close to God
is pure love above the law?

బంధం

మనలో ఎవరం ఈ బంధంలో ఇమిడి ఉన్నాం
ఈ అఖండ ప్రేమబంధానికి కట్టుబడి ఉన్నాం
పూర్వం మనం ఒకరినొకరం కలిసికొన్నామా!
పరస్పరం ప్రేమించుకొన్నామా
తరతరాలుగా, పవిత్ర పురాతన కాలంలో -

ఈ బంధం భౌతికంగా అంటుపెట్టింది కాదు
సామాన్య జన సమూహంతో పాటు
అసామాన్య దైవభక్త సంఘంతో
మనలను జోడించే బంధం అది
నక్షత్ర రాశినుంచి అవతరించిన ధన్యులకే
పరిశుద్ధ ప్రేమ పై నుంచి ఉట్టిపడుతుందేమో!

భగవత్ సాన్నిధ్యంలో ఉండే వారికి
అన్ని శాసనాల కన్నా పరిశుద్ధ ప్రేమే మిన్న

•••

AND YOU APPEARED

And you appeared to me
in mind-morning
And in the deep of night
and I knew you then
As I never knew you before.

In the evening, the night of pain,
I tried to understand more
But in the morn it came to be
as I left intellect below
That it was real love you wanted of me.

నీవు ప్రత్యక్షమైనావు

ఉదయగర్భంలో
దట్టమైన చీకటిరాత్రిలో
నాకు నీవు ప్రత్యక్షమైనావు
ముందెన్నడూ కానంతగా, అపుడు
నాకు నీవర్థమైపోయావు

సాయం సంధ్యలో
వేదనా భరిత విభావరిలో
నిన్ను మరింత అవగాహన చేసుకోవాలని
ప్రయత్నించాను.
అయితే ధిషణాహంకారాన్ని
కాస్త వదిలేయగానే
ప్రొద్దున నాకు తెలియవచ్చింది
నీవు నా నుండి ఆశించింది
నిజమైన ప్రేమ, అని -

•••

HOW CAN I REST IN THEE, MY LORD?

How can I rest in thee, my Lord ?
How can I rest in thee?
Where can I go, my Lord?
Where can I see thee?

Where shall I be, my Lord?
Where do you want me to be?
Who are the others, my Lord?
And what do they want to me?

I want to know your will, Lord,
I want only to see –
I give you my life, Lord,
With my love, I serve without fee.

Make my life yours, Lord.
Make my life yours.

ప్రభూ! నేను నీలో లీనమయ్యేదెలా?

నేను నీలో లీనమయ్యేదెలా, స్వామీ!
నీలో నేను లీనమయ్యేదెలా ?
ఎక్కడ నిన్ను అన్వేషించేది ప్రభూ !
ఎక్కడ నిన్ను దర్శించేది ?

నా ఉనికి ఎక్కడ స్వామీ ?
నే నెక్కడుండాలని నీ నిర్దేశం ?
ఇతరులంతా ఎక్కడున్నారు
నానుండి వారు ఆశించే దేమిటి?

నీ సంకల్ప మేమిటో ఎరిగించు ప్రభూ !
నీ దర్శన భాగ్యం నాకు చాలు
నా జీవితం నీకే అంకితం, స్వామీ
ఏ ప్రతిఫలం ఆశించకుండా
నిండు ప్రేమతో నిన్ను సేవిస్తాను ప్రభూ
నా జీవితం నీదే స్వామీ
దాన్ని నీదిగానే మలచుకో ప్రభూ!

•••

HOW IS THIS

How is this melancholy
enthralling me –
Ecstatic rapture
so heavenly –
Tears shed from such memories
so forlorn can I see –
Which lifts me apart,
tests me anew –
Guides me again
and cleanses me too –
I want to know the reason why
When the rain falls, I want to cry.

ఏమిటీ వింత

ఏమిటీ వింత !
వ్యాకులమే నన్ను
ఆనంద పరవశుణ్ణి చేస్తున్నది
స్వర్గతుల్యమైన
పరమానంద పారవశ్యంలో ముంచేస్తున్నది
దిక్కుమాలిన వృత్తాంతాల
చరిత్ర కార్చే కన్నీటిని చూస్తున్నాను
అది నన్ను విడదీసి
తిరిగి పరీక్షిస్తున్నది
మళ్లీ దారి చూపిస్తున్నది
నన్ను పరిశుభ్రం కూడా చేస్తున్నది -

వర్షం కురుస్తున్నప్పుడు నాకు
ఎలుగెత్తి ఏడ్వాలని ఎందుకుంటుందో
కారణం తెలుసుకోవాలని ఉంది.

•••

POETRY IS

Poetry is the ground whereby
nations become sisters and brothers.
It is the partaking of the
holy concerning only words.

Next comes art which stimulates
the soul, if it is art,
like the sages painted of old.

Then comes music to lift
us aloft into spiritual union
reaching deep into our heart.

True poetry is God's gift to
mankind to absorb his glory.
It is the best of wines
he serves if called to the holy.

కవిత అంటే

కవిత్వం ఒక పవిత్ర క్షేత్రం
అందులో జాతులన్నీ
అన్నదమ్ముల వలె, అక్కా చెల్లెళ్ళ వలె
కలిసి పోతాయి
కేవలం అక్షరాభిమానాలతో
పరమ పవిత్రమైన అనుభూతుల్ని
పంచుకోవడమే కవిత్వం -

ఇక పోతే చిత్ర కళ
అది అసలు సిసలైనదయితే
ఆత్మను ఉత్తేజపరుస్తుంది
సనాతన ఋషుల వలె -

ఆ తర్వాత సంగీతం
మనల్ని అది అంతరాంతరాలలో
పారమార్థిక యోగ ప్రాప్తి కలిగించే
ఔన్నత్యాలకు తీసుకువెళుతుంది

నిజమైన కవిత్వం మానవాళికి దేవుడిచ్చిన వరం
అది అతని అఖండ వైభవానికి అద్దం పడుతుంది
అది పవిత్రాత్ముల పాలిటి పరమ పావన అమృతాసవం.

A NATION

A nation is a
holy thing –
Always mindful
of doing right –
First to educate
all her children
And to see to
their health
With no one
to need for food.
Yes, a nation is a
holy thing !

THE ANGELS

The angels light
the lamps of God
at night.

And they give
us hope, faith, love
as we live.

For adoration is what we need
to stave off demons
roaming the night in deed.

దేశమాత

దేశమాత ఎంతో పవిత్ర మూర్తి
మంచి చేయాలనే చింతనకే
ఆమె మనస్సు ఎల్లప్పుడూ అంకితమైఉంటుంది
తన బిడ్డలందరికీ విద్యా బుద్ధులు నేర్పించాలని
వారికి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని
కూడూ గుడ్డకు కొదువలేకుండా చేయాలని
ఆమె ఆరాటపడుతుంది
అవును, దేశ మాత ఎంతో పవిత్ర గాత్రి.

•••

దేవ దూతలు

చీకటి పడగానే
దేవదూతలు
పరమాత్మ దీపాలు వెలిగిస్తారు
మన జీవన యాత్ర కోసం
ఆశా విశ్వాసాలను
ప్రేమానురాగాలను అందిస్తారు -
మనము చేయవలసిందల్లా దైవారాధన
కాళ రాత్రి సంచరించే
క్రూరపిశాచాలను తరిమికొట్టే సాధన.

•••

WOMEN

Women cannot say :
I want not your inspiration, Lord.
Women cannot refrain from :
I want to give you glory, Lord.
Women cannot refuse :
The sixth sense given them by God.
Women cannot restrian :
The poetry of reverence in their heart.
Women cannot deny :
The magnificence of all the earth.
Women cannot live this magnificence :
Without respect for man.
Women cannot love :
Without respect from man.
God made woman, yes, God made woman
The complement of man.

మహిళలు

ప్రభూ ! నీ కృప నాకక్కర లేదని
స్త్రీ లెవ్వరూ అనలేరు -
స్వామీ! నీ వైభవాన్ని కీర్తించకుండా
మహిళలెవ్వరూ మనలేరు
మగువలు
దేవుడు వారి కిచ్చిన అతీంద్రియ శక్తిని
తిరస్కరించలేరు
నారీమణులు
తమ మదిలో పొంగులెత్తే
భక్తి కవితావేశాన్ని అణచుకోలేరు
ప్రపంచానికున్న ప్రకాశమానత్వాన్ని
పడతులెవ్వరూ కాదనలేరు
పురుషున్ని గౌరవించకుండా స్త్రీలు
ఆ దివ్య తేజస్సును అనుభవించలేరు
పురుషుడు గౌరవించకపోతే
స్త్రీ ప్రేమించలేదు

పురుషుణ్ణి పూర్ణ పురుషుణ్ణి చేయడానికే
స్త్రీని సృష్టించాడు పురుషోత్తముడు
అవును
స్త్రీని ప్రసాదించాడు.

WHAT GOD WANTS

When God places me in bed
to rest and recover –
It is to remind me
of an energy in need to restore.

It is a sign of my hurrying past
what is important
And caring too much
for all distraction.

This is a time replenishing my soul
by reading a book or two –
Reminding me of a path I deviate from
and gently calling me back
to what is really due.

MISSION OF POETS

Poets are the souls of nations
who reveal national conscience
with stark-naked truth
their only weapon.

దేవుడు కోరేదేమిటి?

పరమాత్ముడు నన్ను మంచం పట్టించింది.
నేను అలసట తీర్చుకోవటానికే
ఆరోగ్యం కుదుర్చుకోవటానికే
పునరుద్ధరించుకోవలసిన శక్తిని గూర్చి
నాకు జ్ఞాపకం చేయటానికే !

ఏదో ముఖ్యమైన దాని కోసం
నేను పెట్టిన పరుగులకు గురుతు ఇది
పరధ్యానాలన్నిటి పట్ల నే చూపిన
మితి లేని పట్టింపులకు చిహ్న మిది -
నేను తప్పిన దారిని గుర్తు చేస్తూ
సరియైన ధర్మపథానికి తిరిగి రమ్మని
నన్ను ప్రబోధించే ఉద్గ్రంథాలు పఠించి
నా ఆత్మను మళ్లీ పూరించుకోవటానికి
అదను ఇది.

•••

కవుల ఆశయం

కవులు దేశపు ఆత్మలు
సంపూర్ణ నగ్న సత్య దర్శనంతో
జాతి అతఃకరణాన్ని ఆవిష్కరిస్తారు
మరి అదే వారి ఏకైక అస్త్రం.

•••